“అల్లాహ్ భూమిని ఒడిసి పట్టుకుంటాడు; ఆకాశాలను చుట్టచుట్టి (దానిని కూడా) తన కుడి చేతిలో పెట్టుకుంటాడు. అప్పుడు ఆయన ఇలా అంటాడు “నేనే రారాజును, భూమిపై (రాజరికం చేసిన) రాజులు ఏరీ, ఎక్కడున్నారు?”

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం
ఇలా ప్రవచిస్తుండగా నేను విన్నాను: “అల్లాహ్ భూమిని ఒడిసి పట్టుకుంటాడు; ఆకాశాలను చుట్టచుట్టి (దానిని కూడా) తన కుడి చేతిలో పెట్టుకుంటాడు. అప్పుడు ఆయన ఇలా అంటాడు “నేనే రారాజును, భూమిపై (రాజరికం చేసిన) రాజులు ఏరీ, ఎక్కడున్నారు?”
[దృఢమైనది] [ముత్తఫిఖ్ అలైహి]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేస్తున్నారు: ప్రళయదినము నాడు సర్వోన్నతుడైన అల్లాహ్ భూమినంతటినీ ఒడిసి పట్టుకుని ఒక చోటికి చేర్చి, ఆకాశాన్నంతటినీ చుట్టచుట్టి, వాటిని ఒకదానిపై ఒకటిగా పేర్చి తన కుడి చేతిలో పట్టుకుని వెళ్ళి వాటిని ధ్వంసం చేస్తాడు – అప్పుడు ఇలా అంటాడు: నేనే రారాజును ఏరీ ఆ భూమిపై రాజులు, ఎక్కడున్నారు?

https://sunnah.global/hadeeth/te/show/65028